Prepp
Your Personal Exams Guide

Language Code : **18**

इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This booklet contains **20** Printed pages.

# FSC-26-II

**प्रश्न-पत्र-II / PAPER-II**

**तेलुगू भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग-IV & V / PART-IV & V**

मुख्य परीक्षा पुस्तिका संख्या / Main Test Booklet No.

मुख्य परीक्षा पुस्तिका कोड / Main Test Booklet Code

**J**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगू में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें। / FOR INSTRUCTIONS IN TELUGU SEE PAGE 2 OF THIS BOOKLET.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगू** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं OMR उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **J**। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, OMR उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगू) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगू) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगू भाषा से संबंधित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगू के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## INSTRUCTIONS FOR CANDIDATES

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page/marking responses in the OMR Answer Sheet.
5. The CODE for this Language Booklet is **J**. Make sure that the CODE printed on **Side-2** of the OMR Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language-I (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language-II (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ______________________
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) / Roll Number : in figures ______________________
: शब्दों में / in words ______________________

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ______________________
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ______________ निरीक्षक के हस्ताक्षर : ______________
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile Signature Stamp of
Centre Superintendent : ______________________

Prepp
Your Personal Exams Guide

Language Code : **18**

# FSC-26-II

పరీక్ష పుస్తక సంకేతం

**J**

ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.

ప్రశ్న పత్రం–II

**తెలుగు భాష సప్లిమెంట్**

**భాగము IV మరియు V**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరపమని చెప్పే వరకు తెరపవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేతం **J**. OMR జవాబు పత్రాలలో **సైడ్–2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, OMR జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, OMR జవాబు పత్రాలను మార్పు చేయించుకొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   **భాగం–IV : భాష I – (తెలుగు)** (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   **భాగం–V : భాష II – (తెలుగు)** (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం–IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలను ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ______________________________

: (అక్షరాలలో) ______________________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ______________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ______________

Facsimile signature stamp of
Centre Superintendent ______________________________

అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య **91 - 120** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part-IV (Q.No. 91-120)**, if they have opted **TELUGU** as **Language-I** only.

Prepp
Your Personal Exams Guide

## PART-IV

## LANGUAGE-I

## TELUGU

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింద ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ముదివర్తి కొండమాచార్యులు కృష్ణా జిల్లా మైలవరం తాలూకు కుంటముక్కల గ్రామంలో సెప్టెంబరు 2వ తేది 1922లో జన్మించాడు. తల్లిదండ్రులు లక్ష్మీ నరసమ్మ, రామకృష్ణమాచార్యులు. సుప్రసిద్ధులైన శేషాద్రి రమణకవులకు రామకృష్ణమాచార్యులు మేనత్త కొడుకు. కొండమాచార్యుల బాల్యం తల్లి నరసమ్మ గ్రామమైన ప్రకాశం జిల్లా చిలకపాడులో గడిచింది. ప్రాథమిక విద్యాభ్యాసం సంతనూతలపాడు గ్రామంలో జరిగింది. ఎస్.ఎస్.ఎల్.సి. 1950లో, సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ 1951లో ఇంటర్మీడియట్ పరీక్షలో ద్వితీయ శ్రేణిని పొందాడు. 1958లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించే 'షార్టు సర్టిఫికేట్ కోర్సు' పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు.

కొండమాచార్యును నెల్లూరులో 1940లో వివాహం లక్ష్మమ్మ, శ్రీనివాస వరదాచార్యుల కుమార్తె ఇందిరమ్మతో జరిగింది. శ్రీనివాస వరదాచార్యులు 'బిల్హణీయ' కావ్యకర్తైన చిత్రకవి సింగారాచార్యుల వంశానికి చెందిన వ్యక్తి. కొండమాచార్యులకు కొడుకు, ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు.

కొండమాచార్యులు 1942వ సంవత్సరంలో గవర్నమెంటు ట్రైనింగ్ స్కూల్, నెల్లూరులో హయ్యర్ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. 1950 నుండి 1978 వరకు నెల్లూరు జిల్లా గూడూరులో 'తెలుగు పండిట్'గా చేశాడు. 1978లో పదవీ విరమణ చేసి 1980 అక్టోబరు నుండి ధార్మిక ప్రబోధ కేంద్రాధ్యాపకుడుగా 'సప్తగిరి' పత్రిక కార్యాలయంలో సంపాదకుడిగా, పుస్తక పరిష్కర్తగా తిరుమల తిరుపతి దేవస్థానంలో చేరాడు.

సాహిత్య జీవితం : కొండమాచార్యుల రచనలు వ్యక్తిగతమైన కీర్తిని అందజేశాయి. కొండమాచార్యుల సాహిత్యం ఖండకావ్యాలు, నవలలు, వ్యాసాలు, గ్రంథ సమీక్షలు, పాటలు, పద్యాల రూపంలో విస్తరించి ఉంది. ఖండ కావ్యాలు కొండమాచార్యుల రచనలన్నింటిలోనూ తలమానికాలు. 'నారాయణమ్మ' (1965) 'పూర్ణాహుతి' (1977) ఖండ కావ్యాలు స్థానిక ప్రజలలో ప్రచారంలో ఉన్న వాస్తవిక విషయాలాధారంగా రచింపబడ్డాయి. మరికొన్ని ఖండ కావ్యాలు 1946లో 'ధర్మదీక్ష' 1947లో 'అమరసందేశము', 1948లో 'వీరమ నీడు', ప్రచురింపబడ్డాయి. 'కూనలమ్మ' 1970లో రచించాడు. నవలా రచయితగా శ్రీముదివర్తి కొండమాచార్యులు 1947లో తుగ్లక్, 1953లో 'కనిష్ఠ బిక్షువు', ప్రచురించాడు. 1971లో 'కుమార రాముడు', 1973లో 'గౌతమ చరిత్ర', 'బలి నిషేధము', 1974లో 'ప్రచండ కేళికలు', 1986లో అమృత సారము ముద్రించాడు.

కొండమాచార్యుల వ్యాసాలు చాలా 'జమీన్ రైతు' పత్రికలోనే ప్రచురింపబడ్డాయి. 1972లో 'శ్రీమతి పెనుబల్లి జయలక్ష్మమ్మ' 1978 లో 'దీపాల వారి భారతి', 1979లో 'బూతుచెప్పినా నీతిచెప్పినా కవి చౌడప్ప చెప్తేనే రాణింపు' 1979లో 'శతకాల మకుటం సింహాద్రి నారసింహ శతకం', 1980లో 'వేదగిరి నృసింహాలయం', 1987లో 'చింతా దీక్షితులు' మొదలైన వ్యాసాలన్నీ జమీన్‌రైతులో చూడవచ్చు.

కొండమాచార్యుల గ్రంథ సమీక్షకులు కూడా జమీన్ రైతులో ప్రచురణ పొందాయి. 1979లో బెజవాడ గోపాలరెడ్డి, 'కాలవాహిని' పై చేసిన సమీక్ష, 1980లో బెజవాడ గోపాలరెడ్డి 'సాహిత్య సుందరి' పై చేసిన సమీక్ష, 1981లో చదలవాడ జయరామశాస్త్రి వ్రాసిన 'శ్రీ మద్భాగవత భూమిక' పై వ్రాసిన సమీక్ష 'జమీన్‌రైతు' పత్రిక ప్రచురించింది.

కొండమాచార్యులు కావ్యాలు, వ్యాసాలు, గ్రంథ సమీక్షలే కాకుండా సినిమాలకు పాటలు, పద్యాలు వ్రాశాడు.

కొండమాచార్యులను అనేక సంస్థలు, విద్యాలయాలు, కవిగా-రచయితగా, వ్యాసకర్తగా గుర్తించి సన్మానించాయి.

1946 లో ఆంధ్రసభ - నెల్లూరు కొండమాచార్యులను సన్మానించింది. 1950లో తిక్కవరపు రామిరెడ్డి 'కవిత్రయ జయంతుల' సందర్భంలోనూ, 1966లో గడియారం శేషయ్య శాస్త్రి ఆధ్వర్యంలో నంద్యాలలోనూ 1966లో శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల తిరుపతిలోనూ, 1973లో ఆచార్య జి.యన్. రెడ్డి అధ్యక్షతలో శ్రీరామ విలాస సభ, చిత్తూరులోనూ, 1977లో డా.బి. గోపాలరెడ్డి అధ్యక్షతలో ఆర్.ఎల్.రెడ్డి ట్రస్ట్ కమిటీ తిక్కన సాహితీ సదస్సు, నెల్లూరులోనూ, 1978లో అల్లసాని పెద్దన, కవికోకిల దువ్వూరి రామిరెడ్డి జయంతుల సందర్భంగా గూడూరులోనూ, ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంలో నెల్లూరులోనూ, సన్మానాలు పొందారు వీరు.

కొండమాచార్యుల రచనలు హైస్కూళ్ళలోనూ, కళాశాలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ పాఠ్యాంశాలుగా గ్రహింపబడ్డాయి. కొండమాచార్యులు ఖండకావ్యాలలో 'ధర్మదీక్ష' 1946-47 ప్రాంతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి.ఏ. ఆనర్సు-భాషా ప్రవీణ ఫైనల్ విద్యార్థులకు పాఠ్యాంశంగా ఏర్పాటు చేసింది. 'అమర సందేశము' 1947లో అదే విశ్వవిద్యాలయంలో భాషా ప్రవీణ విద్యార్థులకు పాఠ్యాంశంగా గ్రహింపబడింది. 'వీరమ నీడు' 1948లో ఆంధ్ర విశ్వవిద్యాలయం బి.ఏ. ఆనర్సు స్పెషల్ తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశంగా ఏర్పాటు చేసింది. ఇదే కావ్యం 1987లో మైసూరు విశ్వవిద్యాలయంలో బి.ఏ. తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశంగా ఏర్పాటు చేయబడింది. 'నారాయణమ్మ' 1972లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్వాన్ ఫైనల్ విద్యార్థులకు పాఠ్యాంశంగా ఏర్పాటు చేసింది. 'తుగ్లక్' నాలుగవ తరగతికి 'బలి నిషేధము' రాయలసీమ, గుంటూరు జిల్లా పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశంగా చేయబడ్డాయి.

కొండమాచార్యుల వ్యక్తిత్వం. కవిగా, వ్యాసకర్తగా, గ్రంథ సమీక్షకుడిగా, పాటల రచయితగా పరిణితి రచనా క్రమంలో స్ఫుటంగా వ్యక్తీకరింపబడ్డాయి.

**91.** నారాయణమ్మను ఏ సంస్థ వారు పాఠ్యాంశంగా చేర్చారు ?

(1) ఆంధ్ర విశ్వవిద్యాలయం

(2) మైసూరు విశ్వవిద్యాలయం

(3) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

(4) గుంటూరు జిల్లా పదవ తరగతి విద్యార్థులు

**92.** బిల్హణీయ కావ్యకర్త :

(1) ముదివర్తి కొండమాచార్యులు (2) శేషాద్రి రమణ కవులు

(3) చిత్రకవి సింగరాచార్యులు (4) శ్రీనివాస వరదాచార్యులు

Prepp
Your Personal Exams Guide

93. ముదివర్తి కొండమాచార్యుల వారిని 1946లో సన్మానించింది :

(1) గడియారం శేషయ్య (2) ఆంధ్ర సభ నెల్లూరు

(3) వేంకటేశ్వర ప్రాచ్యకళాశాల (4) శ్రీరామవిలాస సభ

94. కొండమాచార్యులు జన్మించిన సంవత్సరం :

(1) 1940 (2) 1951 (3) 1950 (4) 1922

95. సప్తగిరి పత్రికలో సంపదకుడిగా ఎప్పుడు చేరారు ?

(1) 1942 (2) 1978 (3) 1980 (4) 1960

96. 1958లో ఏ కోర్సులో ఉత్తీర్ణులయ్యారు ?

(1) ఎస్.ఎస్.ఎల్.సి. (2) సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్

(3) ఇంటర్మీడియేట్ (4) షార్ట్ సర్టిఫికెట్ కోర్సు

97. 'శ్రీమద్భాగవత భూమిక' రాసినవారు :

(1) చదలవాడ జయరామశాస్త్రి (2) బెజవాడ గోపాలరెడ్డి

(3) చింతా దీక్షితులు (4) శేషాద్రి రమణకవులు

98. వీరమ నీడు ప్రచురింపబడిన సంవత్సరం :

(1) 1965 (2) 1977 (3) 1948 (4) 1970

99. 'సాహిత్య సుందరి' రచన ఎవరిది ?

(1) బెజవాడ గోపాలరెడ్డి (2) ఆచార్య జి.ఎన్. రెడ్డి

(3) గడియారం శేషయ్య (4) చింతా దీక్షితులు

**సూచన :** ఈ క్రింద ఇవ్వబడిన పద్యభాగమును చదివి **100** నుండి **105** వరకుగల ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

శతఘంటాపరిభూషితంబును జగత్సంహారఘోరానలో
త్థిత కీలాసదృశంబునై మెఱయు శక్తిం బూన్చి మంత్రించి యు
ద్ధతతేజుండు ప్రహస్తు వైచిన వెసం దత్క్రూరసంపాత పా
టితవక్షుం డయి కూలె వాఁడు శతకోటిచ్ఛిన్నశైలాకృతిన్.

100. నేలకూలినది ఎవరు ?

(1) అగ్ని (2) శక్తి (3) ప్రహస్తుడు (4) కొండ

101. పద్యంలోని అలంకారము :

(1) స్వభావోక్తి (2) వినోక్తి (3) వక్రోక్తి (4) ఉపమ

102. పద్యంలో యతి ఏయే అక్షరాలకు చెల్లుతుంది ?

(1) 1-11 అక్షరాలు (2) 1-10 అక్షరాలు (3) 1-13 అక్షరాలు (4) 1-14 అక్షరాలు

103. పద్యంలోని ఛందస్సు ఏమిటి ?

(1) మత్తభ విక్రీడితము (2) శార్దూల విక్రీడితము

(3) ఉత్పలమాలా వృత్తము (4) చంపకమాలా వృత్తము

104. శైలాకృతిలోని సంధి :

(1) సవర్ణదీర్ఘ సంధి (2) గుణ సంధి (3) వృద్ధి సంధి (4) యణాదేశ సంధి

105. పరిభూషితము అంటే __________.

(1) అలంకరింపబడిన (2) బద్ధలు చేయబడిన (3) సంధించిన (4) జపించిన

106. ఈ క్రింది వాటిలో ఏది సంస్థాగత లేఖనం పరిధిలోకి రాదు ?

(1) సంతాప ప్రకటన (2) వ్యాపార లేఖ (3) స్వపరిచయం (4) సమీక్షలు

107. భాషా అభ్యసనం, భాషా సముపార్జనంలో అంతర్గతత్వ పరిగల్పన అనేది ఏమిటి ?

(1) అన్ని భాషాలకూ వ్యాకరణం ఉంది. పిల్లలందరూ వారంతట వారు అభ్యసిస్తారు అనే భావనను తిరస్కరిస్తుంది.

(2) మానవులందరూ భౌతిక అభ్యాసం, నియత స్థితి ద్వారా భాషలు నేర్చుకోగలరని విశ్వసిస్తుంది.

(3) భాషా జ్ఞానం పుట్టుకతోనే మానవులందరూ కలిగి ఉంటారని సమ్మతుంది.

(4) అలవాటును రూపొందించుకోవటం ద్వారా భాష నేర్చుకోవచ్చని విశ్వసిస్తుంది.

108. 'విషయ ఆధారిత భాషా సమాచారం' దేనిని సూచిస్తుంది ?

(1) భాషా సమాచారం, భాషను ఎలా ఉపయోగిస్తాం అనే విషయంపై దృష్టి

(2) సమాచారం, దాని క్రమాన్ని చూపటం

(3) భాషా సమాచారం అది అందించే సమాచారంపై దృష్టి

(4) పదజాలం, ఉచ్చారణ, వ్యాకరణం తదితరాలు

109. భాష నేర్చుకోవడానికి పదాలు, పదశకలాలు, పునాదులు అనే విషయాన్ని ఏ భాషా బోధనా పద్ధతి ప్రాతినిధ్యం వహిస్తుంది ?

(1) లక్ష్య ప్రాతిపదిక భాషా అభ్యసనం (2) భాషా ప్రసార విధానం

(3) నిఘంటు విధానం (4) వ్యాకరణ అనువాద పద్ధతి

110. పాఠశాల విద్యలో ఈ క్రింది వాటిలో ఏది బహుళ భాషావాదం యొక్క లక్ష్యం కాదు ?

(1) అభ్యాసకుల భాషలనే పాఠశాల బోధన–అభ్యసనాలలో ఉపయోగించటం

(2) సాధ్యమైనంత వరకు మాతృభాషను బోధనా మాధ్యమ భాషగా నేర్చుకోవటం

(3) త్రిభాషా సూత్రం ప్రకారం మాతృభాష, హిందీ, ఇంగ్లీష్ నేర్చుకోవటం

(4) పిల్లలందరూ తమ పాఠశాల విద్యను మాతృభాషతో మొదలుపెట్టి, అనేక భాషలను కలుపుకుంటూ (కనీసం ఒకటి లేదా రెండు) ముందుకు సాగుతారు

Prepp
Your Personal Exams Guide

**111.** ఒక వాచకం గురించి స్థూల అభిప్రాయం కలగటానికి వాణి ఒక వ్యాసం చదువుతోంది. ఆమె పఠనాన్ని ఏమనవచ్చు ?

(1) ఇన్ఫరెన్సింగ్ (2) స్కానింగ్ (3) స్కిమ్మింగ్ (4) విమర్శనాత్మక పఠనం

**112.** పాఠశాల–ప్రాతిపదిక మూల్యాంకనం ప్రోత్సహించటానికి రెండు సముచిత పఠనాలను ఎంపిక చేయండి.

(a) అభ్యాసకులు, బోధకుల యొక్క స్వయం ప్రతిపత్తిని ప్రోత్సహించేందుకు ఇది ఉపకరిస్తుంది

(b) పాఠశాల తన ప్రణాళిక తాను వేసుకోవడానికి వీలు కల్పిస్తుంది

(c) పరీక్ష బోర్డుకున్న అధికారం ఎటువంటిదో గ్రహిస్తుంది

(d) మూల్యాంకనా ప్రణాళికల క్రమంలో అభ్యాసకుడిని క్రియాశీల భాగస్వామిగా చేర్చుకోదు.

(1) (a) మరియు (b) (2) (b) మరియు (c)

(3) (c) మరియు (d) (4) (d) మరియు (a)

**113.** ఈ క్రింది వాటిలో ఏ విద్యా తత్వం దీనికి ప్రాతినిధ్యం వహిస్తుంది ?

ముందుగా నిర్దేశించుకున్న బోధనా క్రమానికి బదులుగా వాస్తవ ప్రపంచ వాతావరణం లేదా విషయాధారిత అభ్యసన పద్ధతులను ఉపయోగించటం.

(1) నేటివిజం (2) నిర్మాణవాదం

(3) ఆడియో లింగ్వలిజం (4) కాగ్నిటివిజం

**114.** రాహుల్ అనే ఆరవ తరగతి అభ్యాసకుడు నూతన వ్యాకరణ రూపాన్ని నేర్చుకునే సందర్భంలో ఇంతకుముందు నేర్చుకున్న దానితో ముడిపెట్ట గలిగాడు. ఈ క్రింది వాటిలో ఏ వ్యూహం దీని నుంచి వస్తుంది ?

(1) పరికరాల వ్యూహాలు (2) గ్రహణ వ్యూహాలు

(3) అధిగ్రహణ వ్యూహాలు (4) గ్రహణ, అధిగ్రహణ వ్యూహాలు రెండూ

**115.** ఎనిమిదవ తరగతికి బోధించే ఒక ఉపాధ్యాయురాలు, సంక్షిప్త వాచకం యొక్క ఏడు వాక్యాలను చదువుతుంది. ఆ పిదప తన అభ్యాసకులను శ్రద్ధతో దానిని ఆ వాచకానికి దగ్గరగా ఉండేట్లుగా పునఃసృష్టి చేయమని అడుగుతుంది. తాను చదివిన వాక్యాలు యథాతథంగా ఉండనక్కర్లేదు. ఈ వ్యూహాన్ని ఏమంటారు ?

(1) స్కీమా సృష్టి (2) టాప్–డౌన్ వ్యూహం

(3) బాటమ్–అప్ వ్యూహం (4) పారాగ్రాఫ్ డిక్టేషన్

Prepp
Your Personal Exams Guide

116. అభ్యసన ఫలాల విషయంగా ఈ క్రింది లక్ష్యాలలో ఏవి సరైనవి ?

(a) విషయ ప్రధాన దృష్టి అభ్యసనం కంటే సామర్థ్య ప్రాతిపదిక అభ్యసనాన్ని ప్రోత్సహిస్తుంది.

(b) భాషను సృజనాత్మకంగా వాడేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పొందేలా చేస్తుంది.

(c) విషయం మీద పట్టు సాధించి తరువాత దానిని అను ప్రయుక్త పరచేట్లు చేయటం.

(d) ప్రత్యేక ప్రయోజనాలు నెరవేర్చటానికి అభ్యాసకులు భాషను ఉపయోగించేట్లు చేస్తుంది.

(1) (c) ఒక్కటే సరైనది
(2) (b) మరియు (c) సరైనవి
(3) (d) మరియు (c) సరైనవి
(4) (a) మరియు (d) సరైనవి

117. వ్యాకరణం నేర్చుకునే సందర్భంలో ఈ క్రింది వాటిలో ఏ ప్రకటన 'విధాన క్రమ జ్ఞానం'ను ఉత్తమంగా వివరిస్తుంది ?

(1) రూపాన్ని గురించి తెలుసుకోవటం
(2) ఏ వ్యాకరణ రూపమో తెలుసుకోవటం దానిని ఉపయోగించటం
(3) వ్యాకరణ నియమాలు నేర్చుకోవటం అనంతరం వాటిని పునరుత్పాదించటం
(4) వ్యాకరణ గ్రంథం నుండి వ్యాకరణ రూపం ఎలా పని చేస్తుందో అర్థం చేసుకోవటం

118. ఉషారాణి అనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు తన అభ్యాసకులు తమ రోజువారి పనుల కోసం ఇంగ్లీషు మాట్లాడటాన్ని ప్రోత్సహిస్తుంది. వారికి సూత్రబద్ధ ఉదాహరణలు బోధిస్తుంది. తన అభ్యాసకులలో ఏమి వృద్ధి పొందేందుకు ఆ ఉపాధ్యాయురాలు ప్రయత్నిస్తున్నది ?

(1) భావ ప్రసార నైపుణ్యాలు
(2) పరస్పర భావ ప్రసార నైపుణ్యాలు
(3) జ్ఞాన గ్రహణ విద్యాత్మక భాషా సామర్థ్యం
(4) ప్రాథమిక పరస్పర భావ ప్రసార నైపుణ్యాలు

119. ఒక ఉపాధ్యాయురాలు తన ఏడవ తరగతి అభ్యాసకులు చేసే కొన్ని రకాల దోషాలను సేకరిస్తుంది. విద్యార్థులకు వాటి పట్ల ఎరుక కలిగేందుకు నెలకు ఒకసారి వాటి గురించి చర్చిస్తుంది. ఆ దోషాలు ఎవరివో ఆమె చెప్పదు. ఆమె అభ్యాసకులను తమ తమ పొరపాట్ల గురించి మాట్లాడమని కోరుతుంది. ఈ ఆచరణను ఏమంటారు ?

(1) అధ్యయనం మరియు వ్యాకరణంతో వ్యాపకం
(2) వ్యాకరణ బోధన
(3) ఫీడ్‌బ్యాక్ ఇవ్వటం
(4) దోషాల విశ్లేషణ

120. పదాలను మనం విన్నప్పుడు లేదా చూసినప్పుడు వాటిని గుర్తించడాన్ని ఏమంటారు ?

(1) నిఘంటు సంబంధ
(2) ఉత్పాదక పదసంపద
(3) గ్రహణ పదసంపద
(4) పదసంపద సంపర్కం

Prepp
Your Personal Exams Guide

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V (Q.No. 121-150)**, if they have opted **TELUGU** as **Language-II** only.

Prepp
Your Personal Exams Guide

# PART-V

## LANGUAGE-II

## TELUGU

**అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింద ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి **121** నుండి **128** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పుట్టడంతోనే ఆధునిక కథా లక్షణాలన్నీ సంతరించుకుని తెలుగు కథ పుట్టిందన్నది తెలుగు సాహిత్య చరిత్రకారుల ఉమ్మడి అభిప్రాయం. కథానికని ఇక్కడనుంచి వాడుకలో ఉన్నట్టే కథ అందాం, కథలో రెండు ప్రధాన అంగాలు వస్తువూ, కథనం. కథ మొదలుపెట్టాక విడవకుండా చదివించేలా ఉంచేది కథనం. చదివేక మనుసులో నిలిచిపోయేది వస్తువు. ఇవి రెండూ సమతూకంగా అమరిన కథ బాగా రాసిన కథ. ఇది ఒక భావన. ఈ భావనను పూర్తిగా అంగీకరించాలంటే అనేక ప్రశ్నలు ఎదురవుతాయి. ఒక కథ అందరు పాఠకులనీ సమంగా ఆకట్టుకోగలదా-అన్నది ప్రధాన ప్రశ్న. ఒక వస్తువు అందరికీ అంగీకృతం కాదని మనం సులువుగానే ఒప్పుకుంటాం. కాని కథనం విషయంలో ఆలోచనలో పడతాం. తెలుగు కథలో వస్తువు ప్రధానంగా అది కూడా సమాజ సంబంధిగా ఉండటానికి ఎక్కువ గుర్తింపు లభిస్తుంది. కథకులు అలాంటివి రాయటానికి, చదువరులు చదవటానికీ ఇష్టపడతారు. ఈ లక్షణం వల్ల సాహిత్యమూ, అందులో కథా వస్తు ప్రధానంగా, ఆ వస్తువు కూడా సమాజ విమర్శ ప్రధానంగా ఉండటం తెలుగు సాహిత్య ప్రత్యేక లక్షణం అయింది. కథనం ఆదినుంచీ రెండవ స్థానంలోనే ఉంది. ఈ లక్షణం వల్ల తెలుగు కథ సమాజంలో వచ్చిన ప్రతి ఉద్యమాన్నీ అనుసరించింది. సంస్కరణ, స్వాతంత్ర్య, జాతీయ, వామపక్ష, అస్తిత్వ ఉద్యమాలు కథని ప్రభావితం చేసాయి.

ఆనకట్టలతో పచ్చగా మారిన కృష్ణా, గోదావరి ప్రాంతాలలో తొలి తెలుగు పత్రికలు, పుస్తక ప్రచురణ వసతులూ, వ్యాపారమూ పుట్టాయి. తొలి కథకులు తెలుగు ప్రాంతపు సరిహద్దులనుంచి రావటం, పత్రికలు మధ్యభాగం నుంచి రావటం గమనార్హం. స్త్రీల పత్రికలు తెలుగులో మొదటి నుంచీ వెలువడ్డాయి. 1902 మేలో ఆరంభమైన హిందూ సుందరిలో అచ్చమాంబ ధనత్రయోదశి కథ నవంబరులో ప్రచురించారు. 1910 మాఘ మాసం (జనవరి- ఫిబ్రవరి)లో ఆరంభమైన ఆంధ్రభారతి తొలి సంచికలో దిద్దుబాటు వెలువడింది. 1905లో పుట్టిన ఆంధ్ర పత్రిక 1910 నుంచి ఉగాది సంచికలు వెలువరించటంతో శ్రీపాద, పానుగంటి, రాయసం వెంకటశివుడు, చింతా భీమశంకరం-దీక్షితులు వంటివారు కథలలో కలం పెట్టారు. 1924లో భారతి, 1928లో గృహలక్ష్మి, 1929లో చిత్రగుప్త ఆరంభమై కథకు ప్రత్యేక స్థానం ఇచ్చాయి. కనుపర్తి వరలక్ష్మమ్మ, పులవర్తి కమలాదేవి వంటి అనేక మంది స్త్రీలు కథారచనలో పాల్గొన్నారు.

ఇంతవరకూ కథానిలయం సేకరించి, లెక్కించగలిగిన మేరకు ఈ వంద సంవత్సరాలలో 12 వేలకి మించిన కథకులు 60 వేల కథలు రాసారు. మరో 60 వేల కథలు వెలువడి ఉండవచ్చు. కథకుల సంఖ్య మరో మూడు నాలుగు వేలకు చేరవచ్చు. 1947 కి ముందు రాసిన కథకులు ఈ 12 వేలలో 2 నుంచి 3 వేల వరకూ ఉండవచ్చు. దాదాపు 10 వేల మంది కృషి చేసిన కథా వ్యవసాయంలో వారు ప్రదర్శించిన శక్తియుక్తులను, స్పందనలను ఒక వ్యాసపరిధిలోకి తీసుకురావటం సాధ్యం కాదు. వీలయినన్ని ధోరణులను గుర్తించి. వాటికి ప్రేరణలనూ కారణాలనూ చర్చించి, ప్రస్తావనశాత్తూ కథా పరిణామంలో మార్పులకు హెచ్చుగా కారణమైన వారిని స్పృశిస్తూ, కొండ గుర్తులనదగ్గ కథలను ఉగ్గడిస్తూ ఈ 63 ఏళ్ల కథా ప్రయాణంలో పరిశీలనాంశాలను ఆసక్తిగల వారి ముందుంచటానికి ఈ వ్యాసం ప్రయత్నిస్తోంది.

భారతదేశంలో మూడు ముఖ్య రాజకీయ దశలను గమనించవచ్చు. 47-67 మధ్య ఒక ఆదర్శ దశ, దాని వైఫల్యం ఉన్నాయి. 67-87ల మధ్య ఒక పెను సంక్షోభం, దాని అణిచివేత, అవకాశ వాదం, దాని కాలుష్యం ఉన్నాయి. 87 నుంచి ఇప్పటి వరకూ ఆర్థిక సంస్కరణల ప్రవేశం, నేరుగా ప్రజా జీవితంపై ప్రభావం, ప్రపంచ వ్యాపారీకరణ, ఉన్నాయి.

ఈ మూడు దశలనూ, వాటిని గురించి తెలుగు కథ స్పందనలను పరిశీలిస్తే తెలుగు కథ ప్రయాణం దాని మలుపులూ అవగతమవుతాయి.

నెహ్రూ పరిపాలనలో, అనేకమంది స్వాతంత్ర్య ఉద్యమ దిగ్గజాల రాష్ట్ర నాయకత్వంలో ఎన్నో ఆశలతో సామాన్య ప్రజానీకం

Prepp
Your Personal Exams Guide

తమ జీవితాలలో అద్భుతమైన మార్పులు వస్తాయని ఎదురుచూడటంతో మొదలయింది. గురజాడ వారి కన్యాశుల్కంలో జట్కావాడు స్వాతంత్ర్యం వస్తే మావూరి హెడ్ కానిస్టేబులు పోతాడా అని అడుగుతాడు. సామాన్యుని నిజజీవిత సమస్యలు పరిష్కరించబడతాయన్న ఆశ అందులో వ్యక్తమవుతుంది. 1948 జూలైలో వెలువడిన శారద కథ స్వాతంత్ర్య స్వరూపం ఆనాటి ఆలోచనాపరుడైన రచయిత మనస్థితికి, స్వాతంత్ర్యానంతర భవిష్యత్తు మీద నిరాశకీ మచ్చుతునక. రాజ్యాంగం ప్రకటించిన సోషలిస్టు లక్ష్యాలను మేధావులు తర్జుమా చేసి జనానికి చెప్పారు.

ముఖ్యంగా సాంకేతిక రంగ మేధావులు ఉన్న కొద్ది వనరులతో దేశ కల్యాణ పథకాలలో నిమగ్నమయారు. అధికారంలో లేని వామపక్షాలు, మతపక్షాలు చిత్తశుద్ధితో తమ భావాల వెనక నడిచాయి.

భారతదేశ విభజన దానికి ముందూ వెనకా నడిచిన మత కలహాలూ అందులో ప్రాణాలూ, మానాలూ, స్వస్థానాలూ కోల్పోయిన దారుణం తెలుగు ప్రాంతానికీ, కథకీ దూరంగా సాగింది. రావిశాస్త్రి, బలివాడ వంటి భవిష్యద్రచయితలు దెయ్యాలకు ద్వేషాల్లేవు, అమ్మ వంటి కథలు రాసారు. మహాత్ముని మరణం దేశాన్ని దు:ఖసాగరంలో ముంచెత్తింది. అనేక కావ్యాలూ, బుర్రకథలూ తెలుగులో వెలువడినాయి. కొకు బాపూజీ హత్య అన్న కథ రాసాడు.

తెలుగు నాట తెలంగాణ సాయుధ పోరాటం నడిచింది. ఇది జరిగినది తెలంగాణాలోనే అయినా వామపక్షాల వారు అన్ని ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొన్నారు. ఈ ఉద్యమం పై తెలుగు కథకుడు చాలా కథలు రాసాడు. వట్టికోట ఆళ్వారు స్వామి జైలులోపల, అడ్లూరి అయోధ్య రామకవి తెలంగాణ మంటల్లో వంటి కథా సంపుటాలు వచ్చాయి. ఉప్పల లక్ష్మణరావు, బొల్లిముంత శివరామకృష్ణ, శారద వంటి కథకులు కథలు రాసారు. ముల్కీ నిరుద్యోగాన్ని తొలగించలేదని నౌఖరీ అన్న కథ వచ్చింది.

ఆంధ్ర రాష్ట్రం కోసం మరో పెద్ద ఉద్యమం జరిగింది. దీనిపై కూడా తెలుగు కథకుడు స్పందించి కథలు రాసాడు.

స్వాతంత్ర్య ఉద్యమంలో న్యాయవాదులు హెచ్చుగా పాల్గొంటే వామపక్ష భావజాలం తెలుగునాట వ్యాపించటానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేసారు. వీరు కథా సృజనలో కూడా పాల్గొన్నారు. వీరి కృషితో ఈ భావజాలానికి అంకితమైన ఒక యువతరం సృష్టించబడింది.

ఈ సమయంలో సాహిత్యంలో చలం, కొడవటిగంటి, విశ్వనాథ కొన్ని ప్రముఖ ధోరణులకు చిహ్నాలు. వీరిలో కొడవటిగంటి ప్రధానంగా కథకుడు. ఈయన వామపక్ష కథకుడు. మధ్య తరగతి–ఆనాటికి ఉండీ లేని, మారీ మారని, మారక పోతే బ్రతుకు గడవదని గ్రహించిన బ్రాహ్మణ కుటుంబాలు – సంస్కారంలో మార్పుల అగత్యం గురించి వందలాది కథలు రాసాడు. స్త్రీల పరిస్థితిలో సమూలమైన మార్పులు రావాలని ఆశించాడు.

**121.** 1924లో వచ్చిన పత్రిక :
(1) భారతి (2) హిందూ సుందరి (3) గృహలక్ష్మి (4) చిత్రగుప్త

**122.** బాపూజీ హత్య అనే కథ రాసింది :
(1) గురజాడ (2) పానుగంటి
(3) రాయసం వెంకటశివుడు (4) కొకు

**123.** ఈయన ప్రధానంగా కథకుడు :
(1) కొడవటిగంటి కుటుంబరావు (2) వట్టికోట ఆళ్వారు స్వామి
(3) బొల్లిముంత శివరామకృష్ణ (4) ఉప్పల లక్ష్మణరావు

**124.** జైలులోపల కథలు రాసింది :
(1) బొల్లిముంత శివరామకృష్ణ (2) వట్టికోట ఆళ్వారు స్వామి
(3) శారద (4) అడ్లూరి అయోధ్య రామకవి

Prepp
Your Personal Exams Guide

**125.** ధన త్రయోదశి కథ ఎవరిది ?

(1) వట్టికోట ఆళ్వారు స్వామి (2) కనుపర్తి వరలక్ష్మమ్మ
(3) పులవర్తి కమలాదేవి (4) బండారు అచ్చమాంబ

**126.** అడ్లూరి అయోధ్య రామకవి రచన ఏది ?

(1) ధన త్రయోదశి (2) తెలంగాణ మంటల్లో
(3) బాపూజీ హత్య (4) శారద

**127.** చిత్రగుప్త ఏ సంవత్సరం ఆరంభమైంది ?

(1) 1910 (2) 1905 (3) 1928 (4) 1929

**128.** హిందూ సుందరి పత్రిక ఎప్పుడు ప్రారంభమైంది ?

(1) 1928 (2) 1929 (3) 1902 (4) 1924

**సూచన :** ఈ క్రింద ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి **129** నుండి **135** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ఆంధ్రప్రదేశ్ చరిత్ర రచన మూలాలు 19వ శతాబ్దంలో ఆరంభమై, 20వ శతాబ్ది తొలిదశకాలకు స్పష్టమైన రూపుదిద్దుకున్నాయి. సాంస్కృతిక పునరుజ్జీవనం, జాతీయతాభావజాలం, ప్రత్యేకాంధ్ర ఉద్యమాల స్ఫూర్తితో ప్రభావితమై పెంపొందింది. కొమర్రాజు లక్ష్మణరావు స్థాపించిన విజ్ఞాన చంద్రికామండలి (1905) ద్వారా తెలుగు వారి చరిత్ర, సంస్కృతులకు శ్రీకారం చుట్టాడని పలువురి అభిప్రాయం. రూఢార్థంలో యిది వాస్తవమే! కానీ, అంతకుముందే కొందరు సాహిత్య మూర్తులు చరిత్ర రచనా ప్రక్రియను సూత్రప్రాయంగా ప్రారంభించారన్న దాఖలాలున్నాయి. 'మధురా విజయ' (వీరకంపరాయచరిత్ర) మనే కావ్యాన్ని గంగాదేవి సంస్కృతంలో రచించారు. 14వ శతాబ్ది ఆఖర్లో జీవించిన గంగాదేవి క్రీ.శ. 1371 లో మధురను జయించిన వీరకంప రాయని భార్య. విజయనగర రాజ్య స్థాపకులైన హరిహర బుక్కరాయలలో బుక్కరాయల కుమారుడే ఈ వీరకంపరాయుడు. అప్పటి చారిత్రికాంశాలను నిర్దుష్ట కాలక్రమణిక ప్రకారం వర్ణించడం ఈ గ్రంథంలోని ప్రత్యేకత. ఇది చరిత్ర రచన ఆరంభమేకాని నిజానికి చరిత్ర కాదు.

19వ శతాబ్ది పూర్వ భాగంలో కావలిసోదరుల సహాయంతో (కావలి వెంకట బొర్రయ్య, వెంకట రామస్వామి) చరిత్ర కనువైన, అరుదైన ఆధారాలను – స్థానిక విశేషాలు, తాళపత్ర ప్రతులు, అనువాదాలు, పటాలు, బొమ్మలు, పురావస్తు విశేషాలు. శిల్పాలు, రాతి, రాగి శాసనాలు, నాణేలు – సేకరించారు. శాసన లిపులను పరిష్కరించి, పరిశోధించి నివేదికలు తయారు చేశారు. కావలి వెంకట రామస్వామి రాసిన 'దక్కన్ కవుల చరిత్ర' దక్షిణ భారతదేశపు కవుల గూర్చిన చారిత్రక గ్రంథం. శాసనాలు, లిపులు పరిష్కరించిన కావలి వెంకట బొర్రయ్య వాస్తవంలో తెలుగువారి మొదటి చరిత్రకారుడుగా పరిగణించవచ్చు!

కావలి సోదరుల తర్వాత ఆంధ్రుల చరిత్ర రచనలో బుక్కపట్నం రాఘవాచార్యుల గూర్చి ప్రస్తావించుకోవాలి. ఆంధ్రుల చరిత్రను గ్రంథస్థం చేసి అందులో కళింగరాజుల గూర్చి కొంత సమాచారాన్ని చేర్చాడు. ఈ గ్రంథం ప్రచురితమైందో లేదో తెలీదు. ఒకటికి పైగా సంపుటాలు బుక్కపట్నం వారు రాశారనీ, వాటిని అప్పటి మద్రాసు రాజధాని రెవెన్యూ బోర్డు సభ్యుడైన కార్మికేల్ అభిప్రాయం కోసం పంపాడని వేటూరి ప్రభాకరశాస్త్రి గారు రాశారు. మద్రాసు నగరంలోని గుజిలీ బజారులో రాఘవాచార్యుల రాతప్రతులను మానవల్లి రామకృష్ణ కవి చూశారని వేటూరి వారు అభిప్రాయ పడ్డారు. కాకతీయుల శాసనాల ఉటంకింపు రాఘవాచార్యులు చేశాడని, 'కువలయాశ్వచరిత్ర' రాశాడని శాస్త్రిగారు రాశారు. రాఘవాచార్యులు వినుకొండ వాసి. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉద్యోగం చేశాడు.

20వ శతాబ్ది ప్రారంభంలో, రాబర్ట్ స్యూయల్ లండన్ నుండి 'Forgotten Empire' ప్రచురించాడు. ఆంధ్రుల గత చరిత్రపై లోతుగా పరిశోధనలు చేపట్టేందుకు ఈ గ్రంథం దోహదం చేసింది. పాశ్చాత్య విద్య. సాహిత్యాల పరిచయంతో తెలుగు దేశపు మేధావులు కొత్త సాహితీ ప్రక్రియలను చేపట్టారు. కందుకూరి వీరేశలింగం రచించిన 'ఆంధ్రకవుల చరిత్రము' దీనికొక వుదాహరణ. తెలుగు కవుల గూర్చి రాస్తూ. వీరేశలింగం ఆయా కవుల చారిత్రక నేపథ్యాన్ని గూడ వివరించాడు. ఒక సాహిత్యకారుని గూర్చిన చర్చలో లేదా ఒకరి జీవిత చరిత్ర రాస్తున్నప్పుడు, వారి 'కాలాన్ని' (Times) గూర్చిన అవగాహన తప్పనిసరి.

Prepp
Your Personal Exams Guide

1911లో ఆంధ్ర సాహిత్య పరిషత్ ఏర్పడింది. ఆంధ్రుల చరిత్రలో ఇదొక ముఖ్యఘట్టం. దీని వ్యవస్థాపకులు జయంతి రామయ్య పంతులు భాషా శాస్త్రవేత్త. శాసన పరిశోధకులు. కడప శాసనాలను పరిష్కరించి వెలువరించిన ఘనత వీరిదే! ముందే చెప్పుకొన్నట్టు కొమర్రాజు లక్ష్మణరావు స్థాపించిన విజ్ఞాన చంద్రికా మండలి, జాతీయ భావజాల ప్రేరణతో వచ్చిందే. ఉప్పెనలా ఎగసిన జాతీయతా భావాలు దేశీయ, ప్రాంతీయ చరిత్రల సృష్టికి ఎనలేని దోహదం చేశాయి. చరిత్ర రచనకు కావల్సిన పూర్వరంగాన్ని – పురావస్తు, శాసన, సాహిత్య ఆధారాలను మండలి సేకరించింది. వచనంలో చరిత్ర, శాస్త్ర, కళావిషయాల పై రచనలు చేయించాలని విజ్ఞాన చంద్రికామండలి సంకల్పించింది. వీరి మొదటి గ్రంథం గాడిచెర్ల హరి సర్వోత్తమరావు రాసిన 'అబ్రహం లింకన్' జీవిత చరిత్ర. కొమర్రాజు వారు రాసిన హిందూదేశ సంగ్రహము (1907) ఏడు ముద్రణలతో మన్ననలు పొందింది. తన సహచరుడైన చిలుకూరి వీరభద్రరావును ఆంధ్రుల చరిత్రను మూడు సంపుటాల్లో రచించమని కోరాడు. గతాన్ని కీర్తించే జాతీయ చరిత్ర రచనా సంప్రదాయంలో ఈ చరిత్రలు రాశారు. ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలకు సరైన ప్రాముఖ్యం ఈ సంపుటాల్లో లభించినా, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతికాంశాల ప్రస్తావన సంతృప్తికరంగా లేదు. కొమర్రాజు రచనల్లో మతతత్వం చోటుచేసుకొందన్న విమర్శలొచ్చినా, తనది ఏ మాత్రం మత దృష్టికాదని కొమర్రాజు విమర్శలను ఖండించారు.

ఆంధ్రుల చరిత్రలో తర్వాత చెప్పుకోదగ్గ కూడలి తెలుగువారి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో ఆరంభమైంది. ఆంధ్రుల ప్రాచీనత, ఘనత, సాంస్కృతిక వారసత్వాలను వెలికితీసి, వాటికొక విశ్వసనీయతను కల్పించాల్సిన అవసరం వున్నదన్న ఆలోచన కలిగింది. జాతీయతకు భాషాపరమైన భావన బలంగాతోడై, 1925లో రాజమండ్రిలో Andhra Historical Research Society ఏర్పడింది. కొమర్రాజు సహచరులు, అనుచరుల్లో ముఖ్యులు – మల్లంపల్లి, చిలుకూరి, రాళ్లబండి, భావరాజు, న్యాపతి ప్రభృతులు ఈ సంస్థలో ప్రముఖ పాత్ర వహించారు. ప్రాంతీయ, స్థానిక చరిత్రలకు ప్రాధాన్యత పెరిగింది. మరుగున పడిన శాసనాలు, నాణేలకు మెరుగులు దిద్దారు. తూర్పు చాళుక్యులు, కాకతీయులు, రెడ్డి రాజులు, ఆంధ్రుల తొలి రాజవంశాలు, తూర్పు గాంగులు తదితర రాజవంశాలపై పరిశోధనా గ్రంథాలతో పాటు రాజరాజ నరేంద్ర పట్టాభిషేక సంచిక, రెడ్డిసంచిక, కళింగ సంచికలు వెలువడ్డాయి. క్రమం తప్పకుండా పరిశోధనా జర్నల్ (32 సంచికల)ను వెలువరించారు. తాళపత్ర వ్రాతప్రతుల కేటలాగును తయారుచేసి భావితరాలకు అందించింది.

1950 దశకానికి కొద్ది ముందు వెనుకలుగా ఆంధ్రుల చరిత్ర రచన గణనీయ మార్పులకు లోనైంది. 1949లో వెలువడ్డ సురవరం ప్రతాపరెడ్డి గ్రంథం 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' సామాజిక చరిత్ర రచనకు శ్రీకారం చుట్టింది. జాతీయ, పునరుజ్జీవనోద్యమాల దశకంటె భిన్నంగా ఈ దశలో వెలువడ్డ చరిత్రలు మరింత సమగ్రతను సంతరించుకొని, ప్రభుత్వ నిర్మాణం, సామాజిక పరిస్థితులతోపాటు, వాణిజ్య, వ్యవసాయ రంగాల్లో జరిగిన మార్పుల గూర్చి వివరించాయి. కానీ, పురావస్తు పరిశోధనల్లో లభించిన ఆధారాలను సమర్థిస్తూ సాహిత్యాధారాలతో కలిపి పోల్చి చూడలేక పోయాయి. తొలి, మధ్యయుగాల్లో రాజవంశాల్లో, రాజవంశాల మధ్య జరిగిన కుట్రలు, చిన్నపాటి యుద్ధాల గూర్చి విమర్శనా దృష్టితో వివరించలేకపోయాయి. యథాలాప రాజకీయ ఘటనలు గానే వాటిని పరిగణించడంతో, రాజ్య నిర్వహణలో వున్న కీలకాంశాలను గ్రహించడంలో విఫలం చెందారు. మధ్యయుగాల నుండి ఆధునిక యుగానికి జరిగే పరిణామాన్ని, ఆర్థిక, సామాజిక వ్యవస్థల్లో సంభవించే తీవ్రచారిత్రక మార్పుల పర్యవసానంగా విశ్లేషించడంలో కృతకృత్యులు కాలేకపోయారు. అప్పటి ఆర్థిక వ్యవస్థకు ఆటపట్టుగా నిల్చిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సామాజిక వర్గ సంబంధాలు, ఇస్లాం దండయాత్ర వల్ల కలిగిన ఫలితాలు, శైవ, వైష్ణవ మతశాఖల ప్రభావం, సామాజిక క్రమంలో కులవ్యవస్థ మార్పు చెందుతూ వచ్చిన తీరు, సూఫీ, భక్తివుద్యమాలు ఈ గ్రంథాల్లో ప్రస్తావనకు రాలేదు. జరిగిపోయిన చారిత్రక ఘటనల వర్ణనలకంటె, ఆ ఘటనల నేపథ్యాన్ని, అవి ఎందుకు ? ఎలా ? జరిగిన తీరును ఈ పరిశోధనలు చర్చించి వుండాల్సింది. ఈ దశలోనే, 1950 తర్వాత శ్రీయుతులు రామేశన్, రావిప్రోలు సుబ్రహ్మణ్యం, ఐ.కె. శర్మ, వి.వి. కృష్ణశాస్త్రి, మహమ్మద్ అబ్దుల్ వహద్‌ఖాన్, శ్రీనివాసాచారి, తిమ్మారెడ్డి, యం.యల్.కె. మూర్తి, పద్దయ్య, టి.వి.పతి, బి.యన్. శాస్త్రి, బి.ఆర్. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రాక్–పురాయుగ (Pre and Proto) చరిత్ర పై ప్రామాణిక రచనలు చేశారు. సాహిత్య చరిత్ర, కళారంగాలపై పెర్సీబ్రౌన్ రీతిలో అమితారే, పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు, ఆరుద్ర, యన్.యస్. కృష్ణమూర్తి తదితరులు కృషి చేశారు.

Prepp
Your Personal Exams Guide

129. విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకులు :
(1) కొమర్రాజు లక్ష్మణరావు (2) కావలి వెంకట బొర్రయ్య
(3) గాడిచెర్ల హరి సర్వోత్తమరావు (4) చిలుకూరి వీరభద్రరావు

130. ఆంధ్ర సాహిత్య పరిషత్ ఎప్పుడు ఏర్పడింది ?
(1) 1905 (2) 1907 (3) 1911 (4) 1950

131. 'అబ్రహం లింకన్ చరిత్ర' రాసినవారు :
(1) గంగాదేవి (2) కావలి వేంకటరామస్వామి
(3) గాడిచెర్ల హరి సర్వోత్తమరావు (4) రాబర్ట్ స్యూయల్

132. ఆంధ్రుల సాంఘిక చరిత్ర రాసింది :
(1) సురవరం ప్రతాపరెడ్డి (2) మల్లంపల్లి
(3) ఆరుద్ర (4) పెర్సీ బ్రోన్

133. మధురా విజయ కావ్యకర్త :
(1) వీర కంపరాయుడు (2) హరిహర బుక్కరాయలు
(3) బుక్కపట్నం రాఘవాచార్యులు (4) గంగాదేవి

134. ఫర్‌గాటన్ ఎంపైర్ గ్రంథకర్త :
(1) అమితారే (2) మల్లంపల్లి (3) రాబర్ట్ స్యూయల్ (4) పెర్సీ బ్రౌన్

135. ఆంధ్రుల చరిత్ర రచన మార్పులకు గురైన సంవత్సరం :
(1) 1925 (2) 1950 (3) 1907 (4) 1949

136. ఒక ఉపాధ్యాయురాలు తన 8వ తరగతి విద్యార్థులకు ఈ క్రింది అసైన్‌మెంట్ ఇస్తుంది. ఈ రాయటాన్ని ఏరకమయినదిగా వర్గించాలి ?
జంటలుగా, మేదోమధనం చేయండి. అభిప్రాయాలు రాసుకోండి వాటిని మంచి రచనగా మలిచి 'విద్యార్థులకు అభ్యాస పుస్తకాలు ఇంకెంత మాత్రమూ అవసరం లేదు' అను విషయానికి సంబంధించి ఒకటి అనుకూలంగా మరొక అభిప్రాయం వ్యతిరేకంగా వుండేటట్లు చూడండి.
(1) వ్యక్తిగత రచన (2) బహిర్గత రచన (3) ప్రవచనాత్మక రచన (4) వర్ణనాత్మక రచన

137. ఈ క్రింది వాటిలో భాష సముపార్జన భాష అభ్యసనం గురించి చెప్పే అంతర్గత సిద్ధాంతం గురించి ఏది వాస్తవం ?
(1) భాష సముపార్జనకు పెద్దల ప్రయత్నాలు, సమవుజ్జీల, సమీపంలో వున్న వాళ్ళ పరిసరాలు కారణం
(2) భాష అనేది మనుష్యులకున్న ప్రత్యేక లక్షణం, మనుష్యులు మాత్రమే భాష మాట్లాడగలరు
(3) పిల్లలకు వరంగా బాల్యం నుండి భాషా శక్తి వాళ్ళను భాష గురించి వాళ్ళు సీరియస్‌గా ఆచరించటానికి డ్రిల్లు చేయటానికి ఉపయోగపడుతుంది
(4) పిల్లలకు ఇవ్వబడిన భాషా శక్తి వాళ్ళు భాషను ఉత్పత్తి చేయటానికి, సముపార్జించడానికి కారకం

Prepp
Your Personal Exams Guide

**138.** ఈ క్రింది వాటిలో ఏది క్రిందినుంచి పైకి అనే శ్రవణ కార్యకలాపం ?
(1) డిక్టేషన్, క్లోజ్ శ్రవణం, బహుళ ఐచ్ఛికాంశాలు, అనుకూల, ప్రతికూల ప్రకటనలు
(2) సంగ్రహ పర్చటం, సందేశం మొత్తం వినటం, పూర్వజ్ఞానాన్ని అనువర్తింపజేయటం
(3) ఒక వ్యక్తి వింటువుండగా చెల్లా చెదురు చేయబడిన పదాల్ని తిరిగి క్రమంలో చెప్పటం
(4) కవిత్వ పఠనం, ఆశువుగా మాట్లాడటం, చర్చ, సంవాదం

**139.** 'బోధనశాస్త్ర సమాచార గ్రహింపు', అంటే భాషా బోధనలో అర్థం :
(1) భాషా బోధనశాస్త్ర ప్రోత్సహించటంతో అంతర్లీనంగా వుండే చర్యలు, కార్యకలాపాలు
(2) సమాచారంలోని బోధనాశాస్త్రాన్ని చొప్పించి ఉపాధ్యాయుల్ని బోధనశాస్త్రాన్ని స్వీకరించేటట్లు చేయటం
(3) ఉపాధ్యాయురాల్ని తన తరగతి గదిలో బోధన శాస్త్రన్ని అవగతం చేసుకునేటట్లు చేయటం
(4) తరగతి గది ఉపయోగం కోసం అనేక బోధనశాస్త్ర వ్యూహాలను పట్టిక చేయటం

**140.** పాఠశాలలో పిల్లలందరూ తమ మాతృభాషలో విద్యను ప్రారంభిస్తారు. ఆ తరువాత అనేక భాషలు కలుపుకుంటూ పోతారు. విధానాలక్రమంలో భాష గురించి దీన్నేమంటారు ?
(1) విద్యా విధానాలలో సంస్కృతం ప్రత్యేక భాష (2) పాఠశాల విద్యకు త్రిభాషా సూత్రం
(3) భాషా విద్యకు తల్లి ప్రాతిపదికగ (4) మాతృభాషా ఆధారిత బహుళ భాషావాదం

**141.** కొంత సమాచారం తెలుసుకోవటం కోసం సంధ్య మెషిన్ అభ్యసనం గురించి ఒక వ్యాసం చదువుతుంది. ఆమె అభ్యసనాన్ని ఏమంటారు ?
(1) త్వరితగతిన చూడటం (2) సమీక్షించడం
(3) స్కిమ్మింగ్ (4) స్కానింగ్

**142.** ఈ క్రింది కార్యకలాపంను ఏమంటారు ?
ఒక చిన్న వాచకం రెండు భిన్నముక్కలుగా విడగొట్టబడి లేదా ప్రతి ఒక్క వాక్యం వొదిలి తరువాతి వాక్యాన్ని ఒక జంట అభ్యాసకులకు ఇవ్వబడింది. ప్రతి అభ్యాసకుడు వాటిని డిక్టేట్ చేస్తుండగా రాయాలి. ఎదుటి అభ్యాసకుడు అదే పని చేస్తాడు. ఈ క్రమం తిరిగేస్తే ఒకరు చదువుతుంటాడు. ఒకరు రాస్తారు. ఆ తరువాత ఇద్దరు కలిసి మొత్తం వాచకాన్ని సమగ్రం చేస్తారు.
(1) ట్రాన్స్క్రియేషన్ (2) పారాగ్రాఫ్ డిక్టేషన్ (3) పరస్పర డిక్టేషన్ (4) వ్యాకరణ డిక్టేషన్

**143.** అభ్యాసం అనేది అర్థం కోసం అన్వేషణ. అందువల్ల అభ్యాసకులు క్రియాశీలకంగా అర్థం రూపొందించటానికి చేస్తున్న ప్రయత్నాల చుట్టూవున్న సమస్యలతో మొదలు కావాలి.
ఏ విద్య తత్వశాస్త్రం ఈ పై భావాన్ని ప్రబోధిస్తుంది.
(1) ప్రవర్తనవాద
(2) నిర్మితవాద
(3) బహుళ మేధస్సు (Multiple Intelligence)
(4) నిర్మాణవాదం

**144.** 'రూప ప్రాతిపదిక భాషా సమాచారం' దేనిని సూచిస్తుంది ?
(1) భాష నేర్చుకోవడానికి సమాచారం అర్థం
(2) పదాలను వాడటం, ఉచ్చారణ, వ్యాకరణాన్ని ఉపయోగించటం
(3) సమాచారం మీద దృష్టి ఉండటం
(4) రాయటాన్ని నేర్చుకునే సామర్థ్యం గల సమాచారం

**145.** 'అభ్యసనానికి మూల్యాంకనం' ఈ క్రింది వాటిలో ఏది ?

(1) మూల్యాంకనం విద్యార్థులను పర్యవేక్షించడానికి మెరుగు పరచడానికి ఉద్దేశించబడింది. అభ్యసన బోధన క్రమంలో వారి ప్రగతిని కొలవడానికి రూపొందింపబడింది.

(2) మూల్యాంకనం విద్యార్థులను తెలుసుకోవడానికి రూపొందించబడింది. సంవత్సరాంతంలో వారి ప్రగతిని తెలుసుకొని పై తరగతులకు పంపడానికి.

(3) ఒకానొక దశలో అభ్యాసకులు సాధించిన దానిని నిర్ధారించడానికి ప్రకటించడానికి.

(4) ప్రతి టర్మ్ చివర విద్యార్థి ప్రగతిని తెలుసుకోవడానికి వారిని పర్యవేక్షించడానికి రూపొందించబడింది.

**146.** ఉత్పాదక పద సంపద అంటే __________.

(1) మనం మాట్లాడేందుకు రాసేందుకు వాడే పదాలు

(2) మనం విన్నప్పుడు గుర్తుపట్టే పదాలు

(3) మనం గుర్తించడంలో విఫలమయ్యే పదాలు

(4) మనం వింటున్నప్పుడు గుర్తుతెచ్చుకునే పదాలు

**147.** ఈ క్రింది వాటిలో మీరు దేనిని కవిత్వ బోధన-అభ్యసన ప్రక్రియకు సిఫారసు చేయరు ?

(1) కవిత్వం అభ్యాసకుల ఊహాశక్తిని వాడటం

(2) కవిత్వం భాషలో పని చేయటం కోసం

(3) కవిత్వం ఆనందం కోసం

(4) కవిత్వ వ్యాకరణ బోధన కోసం

**148.** ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థులతో సమాచారం ఇస్తు చర్చిస్తూ అనేక విషయాలకు సంబంధించిన భాషను తరగతి గదిలో వాడుతుంది. ఈ భాషా నైపుణ్యాన్ని ఏమంటారు ?

(1) మౌలిక పరస్పర భావ ప్రసారం
(2) యదార్ధ జీవన ప్రయోజనాల కోసం భాష
(3) భాషా రిజిష్టరు
(4) జ్ఞాన గ్రహణ విద్యాత్మక భాషా కౌశలం

**149.** ఈ క్రింది వాటిలో ఏ ప్రకటన ఏ తరహా వ్యాకరణ జ్ఞానాన్ని చెపుతుంది ?
రూపం గురించి జ్ఞానం, దానిని వివరించటం, కొద్దిపాటి అభ్యాసంతో దానిని అనుప్రయుక్త పరచటం.

(1) సామర్థ్యం (2) అధిగ్రహణ జ్ఞానం (3) విధానక్రమ జ్ఞానం (4) ప్రకటనాత్మక జ్ఞానం

**150.** ఈ క్రిందవున్న కార్యకలాపం దేన్ని నిమగ్నం చేస్తుంది ?
అభ్యాసకులకు హోటల్ మెను ఇవ్వబడింది. వాళ్ళు నలుగురికి 1800/- లకు గాను ఆహారాన్ని ఆర్డరు చేయాలి. ఒక వ్యక్తి శాకాహారి. వేరొక వ్యక్తికి పుట్టగొడుగులంటే ఎలర్జీ, వాళ్ళు తిరిగి ఇంటికి వెళ్ళటానికి ఆటో కోసం 70 రూపాయిలు వుంచుకోవాలి. అభ్యాసకులు ఏమి ఆర్డరు చేద్దామని మాట్లాడుతున్నారు. తమ ప్రాధాన్యతలు ప్రస్తావిస్తున్నారు, హాస్టల్‌కు తిరిగి వెళ్ళటానికి డబ్బులు వుంచుకోవటం గురించి ఆలోచిస్తున్నారు.

(1) ఉన్నత స్థాయి ఆలోచన నైపుణ్యాలు

(2) అధ్యయనంచేయి-నిమగ్నమవు-ఆలోచించి ఉపయోగించు (భాష)

(3) జ్ఞానగ్రహణ వ్యూహాలు

(4) సమర్పించు-ఆచరించు-ఉత్పాదన చేయి (భాష)

- o 0 o -

SPACE FOR ROUGH WORK

Prepp
Your Personal Exams Guide

**క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :**

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ–2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే **నలుపు/నీలి బాల్ పెన్నుతో** నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి OMR జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు OMR జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు OMR జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/OMR జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. OMR సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్–ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీనిని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నప్పుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి OMR జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు OMR జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. హాజరు పత్రంలో కేటాయించిన స్థలంలోనే పరీక్షార్థులు తమ ఎడమచేతి బొటన వేలు ముద్రను వేయాలి.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం మరియు OMR జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం OMR జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस OMR उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक OMR उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं OMR उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं OMR उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/OMR उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी के विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना OMR उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने OMR उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और OMR उत्तर पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व OMR उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue / Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the OMR Answer Sheet is not folded. Do not make any stray marks on the OMR Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the OMR Answer Sheet.
4. Handle the Test Booklet and OMR Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and OMR Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/OMR Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their OMR Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the OMR Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and OMR Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the OMR Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***